
గర్ ప్రొడక్షన్స్

సమర్పించు





దర్శకత్వం:

నటీనటవర్గం :

యస్. వి. రంగారావు,

నాగేష్, ముత్తురామన్, యస్. రామారావు, రామదాస్. యస్. యల్. నారాయణ, హరనాథ్,

కె. ఆర్. విజయ, యస్. యన్. లక్ష్మి, యల్. కాంచన,

వి. ఆర్. తిలకం, శాంత, రమాదేవి.

సాంకేతిక నిపుణులు

మాటలు, పాటలు	...	అనిశెట్టి
సంగీతం		విశ్వనాథం, రామమూర్తి, పామర్తి
ఛాయాగ్రహణం	...	యస్. మారుతీరావు, W.I.C.A
శబ్దగ్రహణం	...	ఏ. ఆర్. స్వామినాథన్, టి. ఆర్. చంద్రశేఖరన్
శ	...	ఏ. కె. శేఖర్
నృత్యం	...	కె. తంగప్పన్
స్టూడియోస్	...	ఎ వి.యం. & విజయాగార్డెన్స్
ప్రొడక్షన్ మానేజర్	...	బి. లోకనాథమ్
కూర్పు	...	యన్. యస్. ప్రకాశం, యస్. పంజాబి, ఆర్. విఠల్.
ప్రోసెసింగ్	...	సాధుల్ సింగ్ సేధి (ఎ.వి.యం.)
దుస్తులు	...	ఎ. కె. రహిమాన్
పబ్లిసిటీ	...	స్టూడియో రూపకళా
స్టిల్సు	...	ఇ. వి. కె. నాయర్
డిస్ట్రిబ్యూటర్స్	...	విశ్వనాథ ఎంటర్ ప్రైజెస్, పూర్ణా రిలీజ్

నేపథ్య గాయకులు :

ఘంటసాల, పి. బి. శ్రీనివాస్, మాధవపెద్ది, పిఠాపురం నాగేశ్వరరావు, పి. సుశీల, యల్. ఆర్. ఈశ్వరి.

నిర్మాత :

సర్వర్ సుందరం

కథాసంగ్రహం

నేనొక కాఫీ హోటల్ సర్వర్ని!

నా మాటలు వింటే అందరూ పొట్ట చెక్కలయ్యేట్లు నవ్వుతారు. ఆ నవ్వులు నాకు మల్లెపువ్వులు.

నా పేరు సుందరం!

కాని నేను అనాకారినని నన్ను చూసి అందరూ నిరసనగా నవ్వుతారు! ఆ నవ్వులు నా గుండెల్లో నిప్పురవ్వలు!

నేను నిజంగా అందగాణ్ణని అనుకునే వ్యక్తి మా అమ్మ ఒక్కతే! "కాకిపిల్ల కాకికి ముద్దు గదా" అనుకుంటాను నేను.

ఒకసారి హోటల్ ప్రొప్రయిటర్ గారి కూతురు రాధ నాతో ఆప్యాయంగా మాట్లాడితే, ఆమె నన్ను ప్రేమించిందనే భ్రమతో నేను గాలిమేడలు కట్టుకున్నాను. ఆమెను పెండ్లిచేసుకోదలచిన నా ప్రాణస్నేహితుడు రాఘవరావుతోనే ఆమెను గురించి ఏవేవో చెప్పి అతని మనస్సు నొప్పించాను.

నిజం తెలిస్తే నేను బాధపడతానేమో, నా భవిష్యత్తే నాశనమౌతుందేమో అనే భయంతో రాఘవరావు, రాధ వాస్తవాన్ని కప్పిపుచ్చారు.

చదువూ, సంపద, అందచందాలు లేని నేను, రాధను పొందాలనే ఆశయంతో రాత్రింబగళ్లు కృషిచేసి, హఠాత్తుగా ఒక ఫిలింస్టార్

నయ్యాను. నాకు పేరు ప్రఖ్యాతులు, సిరిసంపదలు- జీవితంలో అన్నీ లభించాయి - రాధ మనస్సుతప్ప! ఆమె నన్ను సోదరుడుగా ప్రేమించాననేసరికి నా గుండె పగిలింది!

పైగా, నా కీర్తిగౌరవాలు మాఅమ్మనే నాకు దూరం చేశాయి. ఒక పిక్చర్ పూర్తిచేసే సందర్భంలో నేను నిర్విరామంగా పనిచేస్తూ మా అమ్మ చనిపోయిందనే వార్తగూడా వినలేకపోయాను.

అన్నీ ఉండిగూడా నేను అనాధుణ్ణైపోయాను!

జీవితంలో నేను పొందిన అనుభవాలన్నీ నాకు ఒకేఒక పాఠం నేర్పాయి. మనిషికి ముఖ్యం- భోగ భాగ్యాలు, పేరు, పదవి, ఇవేవీ గావు! మనస్సులో శాంతి, సంతృప్తి; ఆత్మీయుల అనురాగ సంపత్తి!

అందుకే అన్నీ వదులుకుని తిరిగి హోటల్ సర్వర్ గా మారాను.

నా అనుభవాలు - కష్టాలు సుఖాలు - అన్నీ మీరు గూడా ఒక్కసారి తెరమీద చూడండి

నా నిర్ణయం ఉచితమో కాదో మీరే చెప్పండి!

పాటలు

పాట 1 పాడినవారు : పి. సుశీల

కటిక శిలే ఒక కన్నెపడుచై
ఇలలోనే దివి వెలయించె।
కలవరించే యువహృదయాలే
గారవించే ఈ కెరటాలే.

రసికుడె ఉలితో కొండమలిచే:
నవ్యజగములే కనిపించె!
మోసుకారి ప్రాణం మొగ్గవేసె
పాషాణం మగువగ నటియించె।

మనసైన యువకుడు సాగివచ్చె:
మగువతో స్నేహం ఆశపడె
కన్నెపిల్లకున్నది రాతిగుండె
దాని కతడేలనో భ్రాంతి పడె!

అందములె భువిలో పెరిగేను
కాలసర్పానికి ఆహుతౌను।
జీవులకు ప్రేమయె ఎరయగులే:
శిలలా ఆనందం ఎరగవులే:

పాట 2 పాడినవారు : పి.సుశీల, యల్. ఆర్. ఈశ్వరి

మోహిని ఇలపై వెలసెనే యమ్మా
ముద్దుల వధువును చూడవేయమ్మా। ఆ
ప్రియుడు వచ్చులే:
మదిని మెచ్చులే:
పెండ్లికూతురికి దాసుడేసుమా॥

అందము లొలికే రూపమందు
ఆనంద వీణలు హృదయ మందు
వయసే విందు!
బ్రతుకే పొందు!
చంద్రుడుదయించె మాచెలి వదనమందు॥

చెలువుగ ప్రియునే చేరవలెనే
వలపుల వేడుక చేయవలెనే!
ప్రణయమాలెపదా!
ఎదనూచుగదా!
యువమోహమ్మె నీకండ్లు మూయవలెనే!

ఆనాడు వాలుజడ విసరినప్పుడే
నీ చూపె అతగాని దోచెనప్పుడే
విను వలచేనే
నవమన్మధుడే!
ఆ అనురాగం పొందుటకు సిగ్గు పడకే!

పాట 3 పాడినవారు : పి. సుశీల

కన్నెడెందం
మోహాలందే
కరుగదా చిలకా!

మోహాలందే
నవ్యానందం
విరియదా చిలకా!

గాలిసోక
పూల తీగ
కులుకదా చిలకా!

పూలలోని
తేనెలన్నీ
ఒలుకదా చిలకా

వానజల్లు
నేలఒళ్లు
ఊరించదా చిలకా।

ఊరినంత
సృష్టియంత
శోభించదా చిలకా।

నా ప్రియుని
చూపేనన్ను
మురిపించదా చిలకా।

మురిపాలందే
ప్రేమలోకం
కనిపించదా చిలకా।

పాట 4 పాడినవారు : పి.సుశీల, పి.బి. శ్రీనివాస్

ఆమె : పూతపూచె హృదయం ఇది
పొంగిపోవు తరువం।
ఒకరాగం ఎదలో విరియు
అనురాగం అందే కురియు।

అతడు : కళ్లలో కొంచెనవ్వేలా?
దాగనీ వెర్రి వలపేలా?
ఇల వాకు నీనీడె మేదయను కొంటి
అలుగుటిది యేమి ఈవేళ?

ఆమె : మోహన ముంచె ప్రణయమ్మే
దాహాలు పెంచె యౌవనమే
ఈఆశ బారించు పాశములయందు
పడిన పరువమ్ము ఏమగునో!

అతడు : ఆశలూరు వయసు నవ
స్వర్గం త్రోవలు తెరచు!
కనువిందౌ నీమోవి తళుకు
వెలిగించవా నీముద్దు కులుకు!

పాట 5. పాడినవారు : ఘంటసాల, ఎల్.ఆర్. ఈశ్వరి

అతడు : నవయువతీ! స్నేహమతీ!
నవయువతీ! చక్కని ప్రియ
నవయువతీ! హృదయమ్మున
కలవుగదా! నా వలపుల
కథవుగదా! పెదవులు చిందు
సుధవుగదా! యువకుడ నను కనరాదా!

అందం ఒక మాజిక్ టచ్
ఆశ ఒక సీక్రెట్ స్విచ్
అందాలు నీయందె పొంగెనులే
ఆనంద రవమై మ్రోగేనులే
ఆహా నీమాట వినినంత
మైకం నిండేను మనసంత!

ఆమె : రమ్మ! చక్కని యువకా రావోయీ!
జవరాలి మనసే నీదోయీ
యువసౌఖ్యాలన్ని నీవోయీ
నవ స్వర్గం పిలిచే రావోయీ రావోయీ!

నవయువకా! చక్కని ప్రియ
నవయువకా! హృదయమ్మున

కలవుగదా! నావలపుల
కధవుగదా! పెదవులు చిందు
సుధవుగదా! యువతిని నను కనరాదా!

అతడు : సన్నని నడుమే
ఆమె : మగువందం
అతడు : సుస్మిత స్వరమే
ఆమె : మకరందం
అతడు : ముద్దుల పలుకు
ఆమె : సందేశం
అతడు : భువికే వెలుగు
ఆమె : మృదుహాసం

పాట 6 పాడినవారు : ఎం. సత్యం, పి. నాగేశ్వరరావు
యల్.ఆర్. ఈశ్వరి & కోరస్.

ప్రార్థన

పరాబ్రహ్మ పరమేశ్వర పురుషోత్తమ సదానంద
పరంజ్యోతి పరాత్పర పతితపావన స్వాప్రకాశ
వరదాయక సకలలోక వాంఛిత సుఖదాః మేము
పాహి పాహిమా పాహి॥

నారాయణ : పాడీ పంటలు పొంగిపొర్లినది ఆనాటి భారతం!
గోవింద : పొట్టకూటికే కటకటలాడును ఈనాటి భారతం!
నారాయణ : చక్కని వంశపు వృద్ధికితోట ఆనాటి భారతం!
గోవింద : చెదవలె పెరిగే పిల్లల పుట్ట ఈనాటి భారతం!
నారాయణ : అతిధ్యానికి పేరుపొందినది ఆనాటి భారతం!

గోవింద : అన్యదేశవుల ధాన్యమడిగినది ఈనాటి భారతం!

నారాయణ : రోగం రొష్టూ ఎరుగని దేశం ఆనాటి భారతం!

గోవింద : డింగి జ్వరంతో ముక్కి మూల్గినది ఈనాటి భారతం!

ఆమె : అదిమాత్రమేనా!
రేషన్‌కోసం కొట్టుకుపోతే అక్కడ ఆకలి క్యూ క్యూ
పాలడబ్బాకై బజారుపోతే పిల్లతల్లుల క్యూ క్యూ
సరదాగా సినిమాకుపోతే టిక్కెట్లకోసం క్యూ క్యూ
చావే మేలని చెరువుకుపోతే అక్కడగూడా క్యూక్యూ

పుత్రవాడు : అమ్మా అమ్మమ్మా

గోవింద : అయ్యయ్యో నోరుముయ్‌రా కేకలుపెట్టావంటే
నిన్ను చంపేస్తా

ఆమె : పిల్ల కారో మాసమమ్మా తల్లికైదోమాసం
నిన్నామొన్నా పెండ్లయైన కన్నెకు ముసలివేషం!
పుట్టిన బిడ్డకు తల్లిపాలులేవు బుడ్డిపాలే కరువాయె!
బళ్ళో పీట్లు అయిపోయె పౌరులకిళ్లు లేకపోయె
దొంగలె నేడు దొరలాయె బ్లాక్‌మార్కెట్ సాగిపోయె!
గొర్రెకు బెత్తెడు రాబడాయె కుటుంబాలె పెరిగిపోయె!

గోవింద : అమెరికాను గోధుమకోసం –
అడగడమెందుకు అనవసరం

పిల్లలు : మనకనవసరం

ఆమె : అవనికి ధాన్యం పంచాలి దేశం –
అదియే మనకూ అభిమానం

పిల్లలు : మనకభిమానం

గోవింద : జీతం డబ్బులు పెంచాలంటూ –
స్ట్రైకులు జరుగుట ఆగిపోవ

పిల్లలు : అహా ఆగిపోవు!

ఆమె : రాడిల్ కేడిల్ ఖూనీకాములు ఎక్కువాకెళ్లే తగ్గిపో


పిల్లలు : అహ తగ్గిపోవు!

నారాయణ : దంపతులు వారు చూడు! దంపతులు వారు
కాపురమందు సౌఖ్యం పొందు దంపతులు వారు
సొంపు గొలుపు ఆలు మగలకు
స్వల్పకుటుంబం చిన్న స్వర్గం! – దంపతులు వారు....

ఆమె : పడతి దేహము రాయో రప్పో కాదు
పిల్లల ప్రసవించు యంత్రమ్ము కాదు
వనిత దేహమ్ము శిశువులను కంటూ
బ్రతుకువాడీ శోభను వీడు!
ఏటేట గర్భాలు కాన్పులు వస్తే
రోగాలు రొప్పులు తప్పవుగాదా
అయ్యయ్యో ఒళ్ళంత క్రుంగి కృశించును
పడచుదనమ్మంతె పరలోకమేగును

గోవింద : జనసంఖ్య పెంచుటే మనడ్యూటీయైనా
సిటీలు పెరిగాయి స్మశానంపైనా
పంటచేలుగూడ పట్నాలై పోయెనూ!
ఉన్న చేలుగూడ బీడులై పోయెను!

నారాయణ : గృహసీమ ఆనంద స్వర్గం
మనోనిగ్రహమే సుమా మనుజులకు మార్గం
పసిబిడ్డలను కనేముందు – అరె భక్తా
నీరాబడిని చూచుకోమందు
ఇంట ఒక్క పసివాడున్న వంశజ్యోతౌనన్న
ఈ ఒక్క బోధనే వినవోయ్ అర్భకా!
ఈ ఒక్క బోధనే వినవోయ్
మహా భోగ భాగ్యాలలో వర్ధిల్ల గలవ
అదియె మీ సర్కారు సూత్రం
ఆనంద దాంపత్య జీవితా


పూర్ణా రిలీజ్

